యాదగిరి క్షేత్రంలో భక్తజన సందడి

ఆలయంలో భక్తుల సందడి

యాదగిరిగుట్ట, జూన్ 30 : యాదగిరి గుట్ట లక్ష్మీనరసింహస్వామివారి క్షేత్రంలో భక్తుల సందడి నెలకొన్నది. ఆదివారం సెలవు కావడంతో స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. బ్రేక్ దర్శనంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. తిరుమాఢ వీధులు, క్యూ కాంప్లెక్స్, క్యూలైన్లు, ప్రసాద విక్రయశాల, లక్ష్మీపుష్కరిణి, కల్యాణకట్ట, శివాలయం, శ్రీవారి మెట్ల మార్గం సందడిగా మారింది. సుమారు 38వేల మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నట్లు ఆలయ అధికారులు వెల్లడించారు. స్వామివారి ధర్శ దర్శనానికి 3గంటలు, ప్రత్యేక దర్శనానికి 2 గంటల సమయం పట్టిందని భక్తులు తెలిపారు. తెల్లవారుజామునే ఆలయాన్ని తెరిచిన అర్చకులు సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపారు. అనంతరం తిరువారాధన జరిపి, ఉదయం ఆరగింపు చేపట్టారు. స్వయంభూ ప్రధానాలయంలో స్వామి, అమ్మవార్లకు నిజాభిషేకం జరిపారు. నిజరూప దర్శనంలో స్వయంభూ నారసింహస్వామి భక్తులకు దర్శనమిచ్చారు. స్వామివారికి తులసీ సహస్రనామార్చన, అమ్మవారికి కుంకుమార్చన, ఆంజనేయస్వామికి సహస్రనామార్చన చేపట్టి భక్తులకు స్వామి, అమ్మవార్ల దర్శన భాగ్యం కల్పించారు. వెలుపలి ప్రాకార మండపంలో సుదర్శన నారసింహ హోమం జరిపిన అర్చకులు ఉత్సవమూర్తులను దివ్య మనోహరంగా అలంకరించి కల్యాణోత్సవ సేవను జరిపారు.

అనంతరం కల్యాణ మండపంలో స్వామి, అమ్మవార్లను వేంచేపు చేసి కల్యాణతంతు చేపట్టారు. సాయంత్రం స్వామివారికి గరుఢ వాహనంపై, అమ్మవారికి తిరుచ్చి సేవపై వేంచేపు చేసి జోడుసేవను తిరువీధుల్లో ఊరేగించారు. ప్రధానాలయ ముఖ మండపంలో దర్బార్ సేవలో భాగంగా సువర్ణమూర్తులకు ప్రత్యేక పూజలు జరిపి నక్షత్ర హారతి ఇచ్చారు. స్వామివారి ఖజానాకు రూ.45,08,650 ఆదాయం సమకూరిందని ఆలయ అనువంశిక ధర్మకర్త బి.నరసింహమూర్తి, ఈఓ భాస్కర్‌రావు తెలిపారు.

భగవంతుడికి సేవ చేసే భాగ్యం లభించడం అదృష్టం

- గుట్ట ఆలయ ఈఓ భాస్కర్‌రావు

విరమణ సభలో మాట్లాడుతున్న ఆలయ ఈఓ భాస్కర్‌రావు

యాదగిరిగుట్ట, జూన్ 30 : భగవంతుడికి సేవ చేసే భాగ్యం లభించడం అదృష్టమని యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి ఆలయ ఈఓ భాస్కర్‌రావు అన్నారు. దేవస్థానం విధులు నిర్వర్తించి ఉద్యోగ విరమణ పొందుతున్న సహాయ పాచకుడు సముద్రాల శ్రీనివాసులు, తోటమాలి చుక్కల పెంటయ్య, స్వీపర్ బిట్టు వీరమ్మను ఆదివారం కొండపైన ఈఓ కార్యాలయం ముందు భాగంలో సన్మానించారు. కార్యక్రమంలో డీఈఓ దోర్భల భాస్కర్‌శర్మ, ఏఈఓలు గజవెల్లి రమేశ్‌బాబు, రఘు, ఈఈ వూడెపు రామారావు, దయాకర్‌రెడ్డి, మహిపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

ర్యాకల శ్రీనివాస్‌కు సన్మానం

శ్రీనివాస్‌ను సన్మానిస్తున్న బీఆర్ఎస్ నాయకులు, కురుమ యువ చైతన్య సమితి నాయకులు

భువనగిరి కలెక్టరేట్, జూన్ 30 : తమిళనాడులోని ఏషియన్ ఇంటర్నేషనల్ కల్చరల్ రిసెర్చ్ యూనివర్సిటీ నుంచి గౌరవ డాక్టరేట్ పొందిన తాజ్‌పూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ జిల్లా నాయకుడు ర్యాకల శ్రీనివాస్‌ను ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ సామాజిక సేవ చేయాలనే సంకల్పంతోనే సహాయ, సహకారాలు అందజేస్తున్నానన్నారు. నిరుపేదలకు అండగా ఉండాలనేదే తన సిద్ధాంతమని పేర్కొన్నారు. డాక్టరేట్‌తో మరింత బాధ్యత పెరిగిందని చెప్పారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ గ్రామ శాఖల అధ్యక్షులు, ఫిర్జాదిగూడ కార్పొరేటర్ కవిడె పోచయ్య, కురుమ యువ చైతన్య సమితి రాష్ట్ర అధ్యక్షుడు గొరిగె నర్సింహ ఆధ్వర్యంలో శ్రీనివాస్‌ను సన్మానించి అభినందించారు.

కార్యక్రమంలో కేవైసీఎస్ రాష్ట్ర కార్యదర్శులు మదిరె మల్లేశ్, కౌడె రమేశ్, కౌడె ప్రభాకర్, పాండు, బీఆర్ఎస్ వివిధ గ్రామాల అధ్యక్షులు అశోక్, మధు, సందీప్, శివ, కిరణ్, శ్రీరాం శరత్, రంజిత్, సందీప్, కొండల్, భిక్షపతి, వివిధ జిల్లాలకు చెందిన కురుమ యువ చైతన్య సమితి అధ్యక్షులు పాల్గొన్నారు.

కమ్యూనిస్టులు నిత్య విద్యార్థులుగా ఉండాలి

- సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు జాన్‌వెస్లీ

సీపీఎం రాజకీయ శిక్షణ తరగతుల్లో మాట్లాడుతున్న జాన్ వెస్లీ

రామన్నపేట, జూన్ 30 : కమ్యూనిస్టులు నిత్య విద్యార్థులుగా ఉండాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు జాన్‌వెస్లీ అన్నారు. మండలంలోని సిరిపురంలో ఆదివారం నిర్వహించిన పార్టీ రాజకీయ శిక్షణ తరగతుల్లో ఆయన మాట్లాడారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం సీపీఎం నిరంతరం ఉద్యమిస్తున్నదన్నారు. సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్ మాట్లాడుతూ జూలై1 నుంచి 15 వరకు గ్రామాల్లో సమస్యల పరిష్కారం కోసం పోరుయాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ యాత్రల్లో ప్రజలు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. నాయకులు మేక అశోక్‌రెడ్డి, జిల్లెల పెంటయ్య, బొడ్డుపల్లి వెంకటేశం, ఉపేందర్, అంజయ్య, రమేశ్, మల్లారెడ్డి, సురేందర్‌రెడ్డి, భాస్కర్ పాల్గొన్నారు.

సాయితేజ పరిశ్రమలో ప్రమాదం

- ముగ్గురు కార్మికులకు అస్వస్థత

సాయితేజ పరిశ్రమను పరిశీలిస్తున్న ఎస్ఐ భాస్కర్‌రెడ్డి

భూదాన్ పోచంపల్లి, జూన్ 30 : మున్సిపాలిటీ పరిధిలోని సాయితేజ పరిశ్రమలో ఆదివారం సాయంత్రం గ్యాస్ లీకేజీతో ముగ్గురు కార్మికులు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. నారాయణగిరిలోని సాయితేతజ ప్రైవేటు లిమిటెడ్ పరిశ్రమలో సుమారు 45 మంది కార్మికులు పని చేస్తుండగా గ్యాస్ లీక్ అయ్యింది. దీంతో వలస కార్మికులు మున్నాలాల్, పరమేశ్వర్, దేవాశరన్ తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. మున్నాలాల్‌కు ఊపిరి ఆడకపోవడంతో 108 సిబ్బంది సీపీఆర్ చేసి ప్రాణాలను కాపాడారు. ఈ సంఘటనపై పరిశ్రమ యాజమాన్యం స్పందించలేదు. స్థానిక ఎస్ఐ భాస్కర్‌రెడ్డి పరిశ్రమను సందర్శించి పలు సెక్షన్లను పరిశీలించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉన్నదని ఎస్ఐ తెలిపారు.

బీఆర్ఎస్ పాలనలోనే గ్రామాల అభివృద్ధి

- జడ్పీ చైర్మన్ సందీప్‌రెడ్డి
- పలు గ్రామాల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

భువనగిరి కలెక్టరేట్ : హన్మాపురంలో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న జడ్పీ చైర్మన్ సందీప్‌రెడ్డి

తుర్కపల్లి, జూన్ 30 : బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే గ్రామాలు సమగ్రాభివృద్ధి చెందాయని జడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి అన్నారు. మండలంలోని ధర్మారం గ్రామ పంచాయతీ పరిధిలోని జామ్లాతండాలో జడ్పీ ప్రత్యేక నిధులు రూ.8.50లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డు, ఆలయ ప్రహరీ, మాదాపురం జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో రూ.10లక్షలతో అదనపు తరగతి గదులు, వీరారెడ్డిపల్లిలో రూ.2లక్షల డ్రైనేజీ నిర్మాణ పనులకు ఆదివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో పల్లె ప్రగతి కార్యక్రమం ద్వారా చేపట్టిన పనులతో గ్రామాలు సుందరంగా మారాయన్నారు. కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ ధనావత్ బీకూనాయక్, ఎంపీపీ భూక్యా సుశీలారవీందర్, పీఏసీఎస్ చైర్మన్ సింగిరెడ్డి నరసింహారెడ్డి, వైస్ చైర్మన్ ముత్యాలు, మాజీ సర్పంచులు మంగ్తా, సీసరాజు, జక్కుల వెంకటేశ్ పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలి

భువనగిరి కలెక్టరేట్ : జిల్లాలో చేపడుతున్న అభివృద్ధి పనులను నాణ్యతా ప్రమాణాలతో వేగవంతంగా పూర్తిచేయాలని జడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి అన్నారు. మండలంలోని అనంతారం-హన్మాపురం గ్రామాల మధ్య రూ.9.50లక్షలు, అనంతారం ఆర్ అండ్ బీ రోడ్డు నుంచి బీరప్ప ఆలయం వరకు రూ.4.50లక్షలతో సీసీ రోడ్డు, హన్మాపురంలో రూ.5లక్షలతో సీసీ రోడ్డు, వడపర్తి గ్రామంలోని శ్మశానవాటికలో రూ.8లక్షలతో స్నానపు గదుల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. కార్యక్రమాల్లో జడ్పీటీసీ సుబ్బూరు బీరుమల్లయ్య, వైస్ ఎంపీపీ ఏనుగు సంజీవరెడ్డి, ఎంపీటీసీ ఉడుత శారద, పంచాయతీరాజ్ ఏఈ ప్రసాద్, ఎంపీఓ అనురాధాదేవి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చింతల వెంకటేశ్వర్ రెడ్డి, పీఏసీఎస్ మాజీ చైర్మన్ ఎడ్ల సత్తిరెడ్డి, మాజీ సర్పంచులు పాల్గొన్నారు.

ఆలేరు మండలంలో అభివృద్ధి పనుల ప్రారంభం

ఆలేరు రూరల్ : మండలంలోని కొలనుపాక, మంతపురి, రాఘవాపురం, గొలనుకొండ, కొల్లూరు, శర్భనాపురం గ్రామాల్లో జడ్పీ నిధులు రూ.45.95లక్షలతో చేపట్టే పనులకు జడ్పీ చైర్మన్ సందీప్‌రెడ్డి ఆదివారం జడ్పీటీసీ కుడుదుల నగేశ్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. పనులను సకాలంలో పూర్తి చేసి నిర్మాణాలను అందుబాటులోకి తేవాలని అన్నారు. కార్యక్రమంలో మదర్ డెయిరీ డైరెక్టర్ దొంతిరి సోమిరెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గంగుల శ్రీనివాస్, నాయకులు ఎండీ గౌస్, మామిడాల అంజయ్య, బక్క రాంప్రసాద్ పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులు చెల్లించేలా చూడాలి

- గవర్నర్‌ను కోరిన తాజా మాజీ సర్పంచులు

రాజాపేట : గవర్నర్ సీపీ రాధాకృష్ణన్‌కు వినతి పత్రం ఇస్తున్న తాజా మాజీ సర్పంచులు

బొమ్మలరామారం/రాజాపేట, జూన్ 30 : ప్రభుత్వం గ్రామ పంచాయతీ పెండింగ్ బిల్లులు చెల్లించేలా చూడాలని తాజా మాజీ సర్పంచులు గవర్నర్‌ను కోరారు. సర్పంచుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు గూడూరు లక్ష్మీనర్సింహారెడ్డి, జేఏసీ అధ్యక్షుడు సుర్వి యాదయ్యగౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం హైదరాబాద్‌లో గవర్నర్ సీపీ రాధాకృష్ణన్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2019 నుంచి 2024 వరకు గ్రామాల్లో ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టి ఆదర్శవంతంగా తీర్చిదిద్దామన్నారు. అభివృద్ధి పనులకు ప్రభుత్వం నుంచి సరైన సమయంలో నిధులు అందకపోవడంతో అప్పులు తెచ్చి ఖర్చు చేశామని చెప్పారు. రుణాలు కట్టలేక ఎంతో మంది ఇబ్బంది పడుతున్నారని, కొందరు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని తెలిపారు. పెండింగ్ బిల్లులు చెల్లించాలని ప్రభుత్వానికి సిఫారసు చేయాలని కోరారు. గవర్నర్‌ను కలిసిన వారిలో సర్పంచుల జేఏసీ మాజీ ఉపాధ్యక్షుడు మేడబోయిన గణేశ్, మధుసూదన్‌రెడ్డి, సుభాశ్, ఆరుట్ల లక్ష్మీప్రసన్నరెడ్డి, రాజేందర్, సముద్రాల రమేశ్ పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

మోత్కూరు, జూన్ 30 : మున్సిపాలిటీలో ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన పంగ వెంకటయ్య కుటుంబానికి 'మన మోత్కూరు వాట్సాప్ గ్రూప్' ద్వారా సేకరించిన రూ.26 వేలను ఆదివారం అందజేశారు. కార్యక్రమంలో గ్రూప్ సభ్యులు దబ్బెటి సోంబాబు, కారుపోతుల వెంకన్న, కోమటి మత్స్యగిరి, పిట్టల బాలయ్య, కూరెళ్ల కుమార్, అవిశెట్టి స్వామి పాల్గొన్నారు. బుజిలాపురంలో నిరుపేద కుటుంబానికి చెందిన దివ్యాంగుడు వేముల శ్రీను అనారోగ్యంతో మృతి చెందగా.. ఆయన కుటుంబానికి బీఆర్ఎస్ నాయకుడు కోక భిక్షం రూ.5వేల సాయం అందించారు. కార్యక్రమంలో ఆకుల రవి, వంగాల అంజయ్య, బుచ్చిరాములు, నర్సయ్య పాల్గొన్నారు.

నేటి నుంచి పల్లెపల్లెనా సీపీఎం పోరుబాట

మోటకొండూరు, జూన్ 30 : గ్రామాలు, పట్టణాల్లో నెలకొన్న ప్రజా సమస్యలను వెలికితీసి అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు జూలై 1నుంచి 15 వరకు పల్లెపల్లెనా సీపీఎం పోరుబాట కార్యక్రమాన్ని నిర్వహిస్తామని ఆ పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు కల్లూరి మల్లేశం అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం జరిగిన పార్టీ మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. పోరుబాట సందర్భంగా సమస్యలను పరిశీలించి అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడానికి కృషి చేస్తామన్నారు. సమావేశంలో సీపీఎం మండల కార్యదర్శి బొలగాని జయరాములు, నాయకులు బోగ రమేశ్, రోమన్, పోచయ్య, మహేందర్, అనిల్ పాల్గొన్నారు.

సకాలంలో రైతుబంధు ఇవ్వాలి

- అభిప్రాయ సేకరణలో రైతులు

రాజాపేట : రైతుబంధుపై అభిప్రాయ సమావేశంలో మాట్లాడుతున్న పీఏసీఎస్ చైర్మన్ భాస్కర్‌రెడ్డి

రాజాపేట, జూన్ 30 : రైతుబంధు కింద పెట్టుబడి సాయాన్ని సకాలంలో ఇవ్వాలని పలువురు రైతులు కోరారు. మండల కేంద్రంలోని రేణికుంట ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘంలో ఆదివారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయాధికారులు రైతుల అభిప్రాయాలను సేకరించారు. పది ఎకరాల్లోపు సాగు చేసే భూములకు సకాలంలో రైతుబంధు ఇవ్వాలని రైతులు పేర్కొన్నారు. సమావేశంలో డీసీఓ నాగమణి, ఏడీఏ పద్మావతి, ఏఓ మాధవి, పీఏసీఎస్ చైర్మన్ భాస్కర్‌రెడ్డి, వైస్ చైర్మన్ కాకల్ల ఉపేందర్, ఎంపీటీసీ దాచపల్లి రాజు, డైరెక్టర్ జెల్ల భిక్షపతిగౌడ్, రైతులు పాల్గొన్నారు.

ఏడున్నర ఎకరాల్లోపు రైతులకు రైతుబంధు వర్తింపజేయాలి

యాదగిరిగుట్ట : వంగపల్లిలో మాట్లాడుతున్న పీఏసీఎస్ వైస్ చైర్మన్ బాలయ్య

యాదగిరిగుట్ట, జూన్ 30 : రేషన్ కార్డు ఉండి ఏడున్నర ఎకరాల్లోపు రైతులకు రైతుబంధు వర్తింపజేయాలని రైతులు అభిప్రాయపడుతున్నట్లు పీఏసీఎస్ వైస్ చైర్మన్ ఎగ్గిడి బాలయ్య తెలిపారు. మండలంలోని వంగపల్లి పీఏసీఎస్ కార్యాలయంలో రైతుబంధుపై ఆదివారం అభిప్రాయ సేకరణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బంగారం తాకట్టు పెట్టి తీసుకున్న రుణాలకు సైతం రుణమాఫీ వర్తింపజేయాలని, సాగు చేసిన భూమికే రైతుబంధు ఇవ్వాలని రైతులు సూచించారని తెలిపారు. సమావేశంలో డీసీఓ నాగమణి, ఏడీఏ పద్మావతి, ఏఓ, ఏఈఓలు, పీఏసీఎస్ డైరక్టర్లు, రైతులు పాల్గొన్నారు.

ఉత్తమ ఉద్యోగుల సేవలు చిరస్థాయిగా నిలుస్తాయి



ఆత్మకూర్ (ఎం) : హెచ్ఎం పద్మారెడ్డిని సన్మానిస్తున్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

ఆత్మకూరు(ఎం), జూన్ 30 : అంకితభావంతో పనిచేసిన ఉత్తమ ఉద్యోగుల సేవలు చిరస్థాయిగా నిలుస్తాయని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం నిర్వహించిన మొరిపిరాల ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు యాస పద్మారెడ్డి ఉద్యోగ విరమణ ఆత్మీయ వీడ్కోలు సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉపాధ్యాయులు విరమణ పొందిన తర్వాత సమాజ సేవలో ముందుండాలన్నారు. ఉపాధ్యాయులందరూ అంకితభావంతో విధులు నిర్వహించి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్, ఎంపీపీ తండ మంగమ్మ, జడ్పీటీసీ కె.నరేందర్‌గుప్తా, ఎంపీటీసీ యాస కవిత, మాజీ సర్పంచులు నగేశ్, లక్ష్మారెడ్డి, హేమలత, ఉపాధ్యాయ సంఘాల బాధ్యులు పాల్గొన్నారు.

క్రీడా రంగానికి నాగయ్య కృషి అభినందనీయం

ఆలేరు రూరల్ : క్రీడా రంగానికి నాగయ్య చేసిన కృషి అభినందనీయమని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. మండల కేంద్రానికి చెందిన పూల నాగయ్య పీఈటీ నుంచి ఫిజికల్ డైరెక్టర్‌గా ప్రమోషన్ వచ్చిన సందర్భంగా ఫ్రెండ్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం ఆయనకు సన్మానం చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ 4 దశాబ్దాలుగా క్రీడల ఉపాధ్యాయుడిగా, కోచ్‌గా నాగయ్య అందిస్తున్న సేవలను కొనియాడారు.

అంబేద్కర్ రాజ్యాంగం వల్లే ప్రత్యేక రాష్ట్రం సాధ్యమైంది

- నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించి మాట్లాడుతున్న ఎమ్మెల్యే వేముల వీరేశం

రామన్నపేట, జూన్ 30 : డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాజ్యాంగంలో చిన్న రాష్ట్రాల ఆవశ్యకతను పొందుపరచడం వల్లే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. మండలంలోని బోగారం గ్రామంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహాన్ని ఆదివారం ఆయన ఆవిష్కరించి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సబ్బండ వర్గాలకు హక్కులను కల్పిస్తూ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించారన్నారు. పిల్లలను మంచి విజ్ఞానవంతులుగా తీర్చిదిద్దినప్పుడే అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి జరుగుతుందని పేర్కొన్నారు. గ్రామంలో ఇండ్లు లేని నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు కట్టించి ఇస్తామని హామీ ఇచ్చారు.

కార్యక్రమంలో విగ్రహ దాత కూనూరు సాయికుమార్‌గౌడ్, గ్రంథాలయ పరిషత్ మాజీ చైర్మన్ జెల్ల మార్కండేయ, ఎంపీటీసీ గోగు పద్మ, విగ్రహ కమిటీ అధ్యక్షుడు మేడి రవీందర్, అంబేద్కర్ సొసైటీ అధ్యక్షుడు మేడి కృష్ణ, నాయకులు రాంచంద్రారెడ్డి, రామలింగం, కృష్ణ, నర్సింహ, మల్లేశం, రమేశ్, ఐలయ్య, శ్రీనివాస్, హరిప్రసాద్, అశోక్, పాండు, కిరణ్ పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే సునీత పరామర్శ

దత్తాయపల్లిలో ఉపేందర్ ఫ్లెక్సీ వద్ద నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి

తుర్కపల్లి, జూన్ 30 : మండలంలోని దత్తాయిపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు నుచ్చు రమేశ్ కుమారుడు ఉపేందర్ (38) అనారోగ్యంతో శనివారం మృతి చెందాడు. ఆదివారం రమేశ్ కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి పరామర్శించి సానుభూతి తెలిపారు. మృతుడి చిత్రపటం వద్ద నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో జడ్పీ వైస్ చైర్మన్ బీకూనాయక్, ఎంపీపీ భూక్యా సుశీలారవీందర్, పీఏసీఎస్ చైర్మన్ సింగిరెడ్డి నరసింహారెడ్డి, ఎంపీటీసీ గిద్దె కర్ణాకర్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కల్లూరి రామచంద్రారెడ్డి, నాయకులు ప్రభాకర్, రఘురాములు, ముత్యాలు, కృష్ణ, నర్సింహులు, రాజయ్య పాల్గొన్నారు.

ఈ నెల 3న మండల సర్వసభ్య సమావేశం

ఆత్మకూరు(ఎం), జూన్ 30 : ఈ నెల 3న మండల ప్రత్యేక సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ నిరంజన్ వలీ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశానికి ప్రజాప్రతినిధులు, అధికారులు సకాలంలో హాజరు కావాలని కోరారు.

పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం చైర్మన్ల ఎన్నిక

రామన్నపేట (వలిగొండ) : వలిగొండ మండలంలోని మొగిలిపాక గ్రామ పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం చైర్మన్‌గా బీఆర్ఎస్ పార్టీకి చెందిన భీమనబోయిన భిక్షపతి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం నిర్వహించిన ఎన్నికల్లో చైర్మన్‌తోపాటు డైరెక్టర్‌గా గుండాల రమేశ్‌ను ఎన్నుకున్నారు. అనంతరం చైర్మన్, డైరెక్టర్‌ను మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం మాజీ చైర్మన్ ముద్దసాని కిరణ్‌రెడ్డి సన్మానించారు. అదేవిధంగా సుంకిశాల గ్రామ పాల సహకార సంఘం చైర్మన్‌గా తుమ్మల సత్యనారాయణరెడ్డి, డైరెక్టర్లుగా పోలెపాక భిక్షపతి, ఇంజమూరి రమేశ్ ఎన్నికయ్యారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పైళ్ల రాజవర్ధన్‌రెడ్డి, భిక్షపతి, సత్తయ్య, విష్ణు, గోపాల్, సురేందర్, మల్లయ్య, నరేందర్, నర్సింహ, అంజయ్య పాల్గొన్నారు.

పాముకుంట పాల సొసైటీ చైర్మన్‌గా పాండుగౌడ్

రాజాపేట : మండలంలోని పాముకుంట పాల సొసైటీ చైర్మన్‌గా రంగ పాండుగౌడ్‌ను ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. డైరెక్టర్లుగా రాపోలు అంజిరెడ్డి, పాండు ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి రాంచంద్రారెడ్డి తెలిపారు.

బాల్ద రవి

పెంచికల్‌పహాడ్ పాల సంఘం చైర్మన్‌గా రవి

భువనగిరి కలెక్టరేట్ : మండలంలోని పెంచికల్‌పహాడ్ (మదర్ డెయిరీ నార్ముల్) పాల సంఘం చైర్మన్‌గా బాల్ద రవి నాలుగోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. డైరెక్టర్లుగా గోపె ప్రభాకర్, సిలువేరు జంగయ్యను ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారిగా గోపె మహంకాళి వ్యవహరించారు. కార్యక్రమంలో పాల సంఘం డైరెక్టర్లు బాల్ద శివకుమార్, సిలువేరు భిక్షపతి, బాల్ద మహేశ్, సీహెచ్ సురేశ్, పాండు రమేశ్, బాల్ద శ్రీనివాస్, కడకంచి ఎట్టయ్య, సభ్యులు పాల్గొన్నారు.

పల్లెపహాడ్ పాల సంఘం చైర్మన్‌గా భిక్షపతి

ఆత్మకూరు(ఎం) : మండలంలోని పల్లెపహాడ్ పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం నూతన కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. చైర్మన్‌గా పి.భిక్షపతి, డైరెక్టర్లుగా పాలేటి వెంకటేశం, అల్లంశెట్టి వెంకటేశం ఎన్నికయ్యారు.

రఘునాథపురం పాల సొసైటీ పాలకవర్గానికి సన్మానం

రాజాపేట : ఇటీవల ఎన్నికైన రఘునాథపురం పాల సొసైటీ పాలకవర్గ సభ్యులు ఆదివారం యాదగిరిగుట్టలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యను కలిశారు. ఈ సందర్భంగా చైర్మన్ వడ్లకొండ రమేశ్, డైరెక్టర్లను ఆయన సత్కరించి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు నెమిలె మహేందర్‌గౌడ్, ఎంపీటీసీ బుడిగె పెంటయ్యగౌడ్, మాజీ సర్పంచ్ గాడిపల్లి శ్రవణ్‌కుమార్, నాయకులు పాల్గొన్నారు.

మాదాపురం పాలసంఘం చైర్మన్‌గా రాములు

తుర్కపల్లి : మండలంలోని మాదాపురం గ్రామంలోని మాదవరాయుని పాల సంఘం ఎన్నికలు ఆదివారం జరిగాయి. చైర్మన్‌గా సుంకరి రాములు, డైరెక్టర్లుగా సీస రాములు, మిర్యాల లక్ష్మి ఎన్నికయ్యారు.

కొమ్మాయిపల్లి పాల సంఘం చైర్మన్‌గా విక్రమ్

గుండాల : మండలంలోని కొమ్మాయిపల్లి పాల సంఘం చైర్మన్‌గా బీఆర్ఎస్ పార్టీకి చెందిన కొండబోయిన విక్రమ్ ఎన్నికయ్యారు. ఆదివారం జరిగిన ఎన్నికల్లో డైరెక్టర్లుగా గజ్జెల్లి మల్లయ్య, తాండ్ర మహేశ్, తాండ్ర మహేందర్ ఎన్నికయ్యారు. కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ కొండబోయిన పరశురాములు, నాయకులు కృష్ణ, శంకరయ్య, భాస్కర్, మల్లయ్య, రాములు పాల్గొన్నారు.



రాజాపేట : పాండుగౌడ్‌కు నియామక పత్రం అందజేస్తున్న ఎన్నికల అధికారి రాంచంద్రారెడ్డి

రఘునాథపురం పాల సొసైటీ పాలకవర్గాన్ని సన్మానిస్తున్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

తుర్కపల్లి : మాదాపురం పాల సంఘం చైర్మన్ రాములును సన్మానిస్తున్న నాయకులు

వలిగొండ మండలం మొగిలిపాక పాల ఉత్పత్తిదారుల పరస్పర సహకార సంఘం నూతన పాలక మండలి సభ్యులు